RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక :118 శుక్రవారం 06-09-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## టిడిపి కార్యాలయంలపై దాడి కేసు

### ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

అమరావతి,సెప్టెంబర్5:వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో అప్పిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో 19 అక్టోబర్ 2021న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డాయి. పార్టీ ఆఫీసులోకి దూసుకొచ్చి.. కార్యాలయాన్ని మొత్తం ధ్వంసం చేశారు. ఆఫీసులో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలపైనా దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆఫీసులోని ఫర్నీచర్ మొత్తం ధ్వంసమైంది. ఈ ఘటనలో వైసీపీ నేత దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి. నందిగాం సురేష్, తలశిల రఘురామ్‌తో పాటు 14 మందిపై కేసు నమోదు చేశారు. అయితే, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లు ఈ కేసును మరుగున పడేశారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వం మారడంతో.. వైసీపీ నేతల భరతం పడుతున్నారు. ఇందులో భాగంగానే తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

# మరోమారు రంగంలోకి దిగిన బాబు



ఏలూరు, బుడమేరు కాల్వల పరిశీలన



విజయవాడ,సెప్టెంబర్5 : నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో పనులపై అధికారులతో ఆయన చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాగా... భారీ వర్షాలు, వరదలతో ఏపీలో పరిస్థితి దారుణంగా ఉంది. విజయవాడలో అనేక ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యారు. ముంపుకు గురైన ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వివిధ రకాలుగా వరద బాధితులు ఆహారం, మంచి నీరు, మందులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పడవలు, హెలీకాప్టర్లు, డ్రోన్ల సాయంతో కాలనీల్లో బాధితులకు భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. మరోవైపు బుడమేరు వరద నుంచి ఇప్పుడిప్పుడు బెజవాడ వాసులు కాస్త కోలుకుంటున్నారు. వరద తగ్గుముఖం పట్టడంతో బాధితులు ముంపు ప్రాంతాల్లో భారీ ఎత్తున సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. నిన్న ఉదయానికి నాటికి రెండు నుంచి మూడు అడుగుల మేర సింగ్‌నగర్ దూర ప్రాంతాల్లో వరద మట్టం తగ్గింది. దీంతో గత మూడు రోజులుగా బిక్కుబిక్కుమంటూ గడిపిన వరద బాధితులు బయటకు వచ్చేశారు. సింగ్‌నగర్ నుంచి దూరప్రాంతాలైన కండ్రిక, ఆంధ్రప్రభ కాలనీ, రాజీవ్‌నగర్, ప్రకాష్‌నగర్, ఎల్‌బీఎస్ నగర్, రాధానగర్, డాబాకొట్లు సెంటర్, ఇందిరానాయక్ నగర్, పైపులరోడ్డు, తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా వరద బాధితులు సురక్షిత ప్రాంతాలకు పోటెత్తారు. కాగా... బాధితుల తరలింపు తక్కువగా ఉండటం వల్ల అగ్నిమాపక శకటాలు తమ పనులు నిర్వహించలేకపోయాయి. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకుల పంపిన ట్రాక్టర్లు బాధితుల రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వరద నుంచి వచ్చే బాధితులు దాదాపుగా నాలుగు నుంచి పది కిలో మీటర్ల మేర నడుచుకుని రావటంతో వారికి స్వాంతన కలిగించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆటోలు, లారీలు, మినీవ్యాన్‌లు, ట్రాక్టర్ల వంటివి పెద్ద సంఖ్యలో నడిపాయి. పైపులరోడ్డు, గొల్లపూడి, తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది.

# పదేండ్లలో 32 రెట్లు పెరిగిన సౌరశక్తి సామర్థ్యం : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ సెప్టెంబర్ 5, : తొలి అంతర్జాతీయ సోలార్ ఫెస్టివల్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచమంతా ఈరోజు సూర్యుడి ప్రభావాన్ని మననం చేసుకుంటూ మెరుగైన భూమండలం కోసం ప్రతిఒక్కరినీ ఈరోజు ప్రేరేపిస్తుందని ప్రధాని ఆకాంక్షించారు. గత పదేండ్లలో దేశం గ్రీన్ ఎనర్జీలో ఎంతో పురోగతి సాధించిందని గుర్తుచేశారు. పదేండ్లలో దేశ సౌరశక్తి సామర్థ్యం 32 రెట్లు పెరిగిందని చెప్పారు. వేగం, విస్తృతితో భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదాల్లో నిక్షిప్తమైన మంత్రాల్లో అత్యంత ప్రముఖమైనవి సూర్యుడి గురించి ప్రస్తుతించినవి ఉన్నాయని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియో సందేశంలో పేర్కొన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ మంత్రాన్ని పఠిస్తారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంస్కృతులు సూర్యుడిని వారి వారి పద్ధతుల్లో గౌరవిస్తాయని చెప్పారు. పునరుత్పాదన ఇంధనలో ప్యారిస్ ఆశయాలను సాధించిన తొలి జీ20 దేశం భారత్ అని తెలిపారు. సౌర శక్తి రంగంలో తిరుగులేని వృద్ధితోనే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సౌరశక్తిని ప్రోత్సహించేందుకు తాము కొద్దినెలల కిందట ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిల్ యోజనను ప్రారంభించామని తెలిపారు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ. 75000 కోట్లు వెచ్చిస్తోందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా కోటి మంది గృహస్థులు తమ ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను అమర్చుకునేందుకు ఊతమిస్తామని తెలిపారు.

# పన్ను ఎగవేతను నిరోధించడంపై ఫోకస్ : నిర్మలా సీతారామన్




న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రులుగా వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులు జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి వచ్చినప్పుడు మరింత సరళీకరణ, అధిక హేతుబద్ధీకరణతో పాటు పన్ను ఆదాయాన్ని పెంచడానికి మనం ఎలా పని చేయాలనే దానిపై మాట్లాడతారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చెన్నైలో గురువారం రెవెన్యూ బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆర్థిక మంత్రులు పాల్గొనే జీఎస్టీ భేటీల్లో రాజకీయాల పాత్ర అతితక్కువగా ఉంటుందని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ప్రతి ఆర్థిక మంత్రి ఆదాయాల పెంపుపై దృష్టి సారిస్తారని, పన్ను మూలాన్ని విస్తృతపరచాలని కోరుకుంటారని చెప్పారు. కానీ ప్రతి ఆర్థిక మంత్రి తన సొంత నియోజకవర్గానికి వెళ్లినప్పుడు తాము కేవలం ఆదాయాన్ని సమీకరించడం లేదని ప్రజలకు చెప్పగలగాలని అన్నారు. ఆదాయ కల్పన అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను ఎగవేతను ఎలా నిరోధించాలి, ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనేది చూడటమేనని మంత్రి పేర్కొన్నారు. పన్ను వ్యవస్థకు లోబడి ఉండేలా వ్యవస్థను సరళీకరించాలని పిలుపు ఇచ్చారు. పన్ను హేతుబద్ధీకరణ, పన్ను ఆదాయం పెంపు, సరళీకరణ తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.

## చంద్రబాబుకు తప్పిన రైలు ప్రమాదం.. ఊపిరిపీల్చుకున్న అధికారులు

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కి తృటిలో రైలు ప్రమాదం తప్పింది. భారీ వర్షాలతో విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు నీట మునగడంతో ఆ ప్రాంతాల్లో సీఎం పర్యటిస్తున్నారు. బాధితులను పరామర్శించడానికి గత ఐదురోజులుగా



విస్తృతంగా పర్యటన కొనసాగిస్తున్నారు. దీంట్లో భాగంగా గురువారం విజయవాడలోని మధురానగర్ రైల్వేట్రాక్ కింద ఉన్న వాగును పరిశీలించేందుకు నడిచివెళుతుండగా ఒక్కసారిగా అటువైపు నుంచి రైలు వచ్చింది. దీంతో ట్రాక్ పక్కనే చంద్రబాబు, అధికారులు, భద్రత సిబ్బంది నిలబడిపోయారు. రైలు వెళ్లిపోయిన తరువాత అంతా ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం చంద్రబాబు తన పర్యటనను కొనసాగించారు.

# అధైర్యపడొద్దు.. అన్ని విధాలా ఆదుకుంటాం

పూర్తిస్థాయిలో నష్టాన్ని మదించి.. ప్రభుత్వ సహాయానికి చర్యలు.

ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో అహర్నిశలు శ్రమిస్తున్నాం.

24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ.

అన్ని బృందాలనూ సమన్వయపరుచుకుంటూ పనిచేస్తున్నాం

ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సహాయక చర్యలు

సాధారణ స్థితికి తీసుకొచ్చే పనుల్లో అధికార యంత్రాంగం


10 వేల మంది సిబ్బందితో శరవేగంగా పారిశుధ్య కార్యక్రమాలు

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ,సెప్టెంబర్5: ఊహించని విధంగా విజయవాడ, పరిసర ప్రాంతాల్లోకి ముంచెత్తిన వరద నీరుతో ఇబ్బందులుపడిన ప్రజలు అధైర్యపడొద్దని.. వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కలెక్టర్ సృజన గురువారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. 24 గంటల వ్యవధిలో 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని.. సీపీవో రికార్డులను పరిశీలించడం జరిగిందని.. గత 200 ఏళ్లలో ఎప్పుడూ విజయవాడ, కృష్ణా జిల్లా ప్రాంతంలో ఈస్థాయి వర్షపాతం నమోదుకాలేదన్నారు. ఈ వర్షాల నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే బుడమేరుకు సంబంధించి గండి కారణంగా 40 వేల క్యూసెక్కుల నీరు అకస్మాత్తుగా నగరంపైకి వచ్చిందన్నారు. అదేవిధంగా ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో 11 లక్షల 43 వేలకు పైగా క్యూసెక్కుల మీరు వచ్చి చేరిందని తెలిపారు. మూడు రకాల ఉపద్రవాలు ఒకేరోజున విజయవాడపై పడ్డం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. 64 కార్పొరేషన్ వార్డుల్లో 32 వార్డులు జలమయమయ్యాయని.. అర్బన్ ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాల్లోని కొన్ని ప్రాంతాలపై కూడా వరద ప్రభావం పడిందని తెలిపారు. ఊహించని విధంగా విపత్తు సంభవించిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో సహాయసహకారాలు అందించేందుకు గౌరవ ముఖ్యమంత్రి పర్యవేక్షణలో మొత్తం అధికార యంత్రాంగం పనిచేస్తోందని, సహాయక చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ప్రత్యేక వ్యవస్థని ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారుల భాగస్వామ్యంతో బాధితుల అవసరాలను గుర్తించి, సేవలందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రత్యేక అధికారులు వచ్చారన్నారు. ఈ ప్రత్యేక అధికారులకు ఈ ప్రాంతం కొత్త కాబట్టి వారికి సరైన అవగాహన కల్పించడం, వనరులను అందుబాటులో ఉంచడం ఆహారం, రవాణా, డ్రోన్లు, రెస్క్యూ టీమ్స్, పారిశుధ్యం, టెక్నికల్ టీమ్స్.. ఇలా అన్ని బృందాలను సమన్వయ పరుచుకోవడం వంటి పనులను గౌరవ ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతల ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటు లో ఉండాలి కాబట్టి.. కంట్రోల్ రూమ్ కేంద్రంగా రాత్రీ పగలూ అనే తేడాలేకుండా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం ఆహారం, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు వంటి వాటిని అందిస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. తిరుపతి, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి కూడా అవసరం మేరకు వనరులను సమీకరించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మొదటి రెండు రోజులు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని.. బోట్లలో కూడా వెళ్లేందుకు కష్టమైందన్నారు. గత ఆదివారం నాటికి మూడునాలుగు బోట్లు ఉండేవని.. ఈ రోజు 29 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, 300 వరకు బోట్లు వరకు సహాయకచర్యల్లో భాగస్వామ్యమయ్యాయన్నారు. ఒకదశలో హెలికాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీళ్లు, మందులు వంటివి అందించడం జరిగిందని.. డ్రోన్లు కూడా సహాయక చర్యల్లో కీలకపాత్ర పోషించాయన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి కుదుటుపడుతోందని.. పైన క్యాచ్‌మెంట్ ఏరియాలో ఎలాంటి వర్షం కురియకుంటే, ఈరోజురాత్రికి సాధారణ స్థితికి వస్తుందని వివరించారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద ఒకప్పుడు 11 లక్షలకుపైగా ఉంటే ఇప్పుడు 1,43,000కు తగ్గిందన్నారు. బుడమేరుకు పడిన మూడు గండ్లలో బుధవారం రాత్రికి రెండు గండ్లు పూడ్చడం జరిగిందని.. మిగిలిన గండిని కూడా పూడ్చే పని జరుగుతోందని.. అదిపూర్తయితే పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం ఆహారానికి ఎక్కడా ఇబ్బంది లేదుకానీ బ్రెడ్స్ వంటివి, మెడికల్ కిట్లు వంటివి అడగడం జరుగుతోందని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈరోజు ఉదయం నాటికి 26 వార్డుల్లో నీరు దాదాపు బయటకు వెళ్లిందని.. జక్కంపూడి, అంబాపురం, సింగ్‌నగర్‌లోని నందమూరి కాలనీ, వాంబే కాలనీ, కండ్రిగ తదితర ప్రాంతాల్లో ఇంకా నీరు ఉందని.. నీరు తగ్గిన చోట పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతోందన్నారు. దాదాపు 10 వేలమంది శానిటేషన్ వర్కర్లు ఇందుకు పనిచేస్తున్నారన్నారు. మంచినీరు, కరెంట్ సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని.. పూర్తిస్థాయిలో పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హాయక చర్యలు అనంతరం శుక్రవారం నుంచి నష్టాన్ని అంచనా వేసే పని మొదలుపెట్టి.. పూర్తిగా దెబ్బతిన్న ఇళు ,, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు ఇలా ప్రతి అంశానికి సంబంధించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు ప్రభుత్వం సహకారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పరిహారం మొత్తాన్ని కూడా అందించడం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నష్టం జరిగినందున పంట, ఇతర నష్టాలను అంచనా వేసి ప్రభుత్వం ద్వారా పరిహారం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ సృజన వెల్లడించారు.

# విజయవాడ నగర ప్రాంతాల్లో కేంద్రమంత్రి ఏరియల్ సర్వే



అమరావతి : ఏపీలో భారీ వర్షాలు, వరదల కారణంగా అతలకుతలమైన విజయవాడ నగరాన్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. బూడమేరకు గండ్లుపడిన ప్రాంతాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి పరిశీలించారు. ఇతర ముంపు ప్రాంతాలనూ కేంద్ర మంత్రి పరిశీలించారు.మరో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో జరిగిన వరద ప్రాంతాల్లో పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడి ప్రభుత్వం ఆదుకుంటామని మాట్లాడారు. గత వైసీపీ పాలనలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల బాగోగుల గురించి పట్టించుకోకపోవడం వల్లే ప్రకృతి వైపరిత్యాలు వచ్చాయని ఆరోపించారు.ఇటువంటి విపత్తు మళ్లీ రాకుండా ప్రతి సంవత్సరం సమీక్షలు నిర్వహించి పకడ్బందీగా నీటివనరులను కాపాడుతామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు నష్టపరిహారం అందిస్తామని స్పష్టం చేశారు.

## మైలవరం ఎర్ర చెరువుకు గండి

### గుర్రాజుపాలెం ప్రజలు ఇళ్ళు ఖాళీ చేయాలని దండోరా

విజయవాడ,సెప్టెంబర్5 : భారీ వర్షాల కారణంగా మైలవరం ఎర్ర చెరువుకు గండి పడింది. గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి చెరువు నిండిపోయింది. ఈ క్రమంలో టీడీపీ నేతలు కలింగం వద్ద చెరువుకు గండి పెట్టి నీరును దిగువకు వదిలి అనంతరం చెరువుకు పడిన గండిని నేతలు పూడుస్తున్నారు. ఎర్ర చెరువు నీటిని దిగువకు విడుదల చేయడంతో జి.కొండూరు మండలం గుర్రాజుపాలెం గ్రామానికి వరద ముప్పు పొంచివుంది. దీంతో గుర్రాజుపాలెం కొత్తూరులోని ప్రజలు ఇళ్ళు ఖాళీ చేయాలని పోలీసులు మైక్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కొత్తూరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎర్ర, పంగిడి చెరువులను ఇరిగేషన్, పోలీస్ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మైలవరం నియోజకవర్గంలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో డ్రైన్‌లు పొంగి వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. వర్షపు నీరుతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదతో బుడమేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. చంద్రగూడెం మల్లయ్య కుంటకు గండి పడింది. కొండ వాగు ప్రవాహంతో పొందుగల చౌడు చెరువు కింద వరి పొలాలు నీట మునిగాయి. వెల్వడం వద్ద ప్రమాదకర స్థాయిలో బుడమేరు ప్రవహిస్తోంది. కాగా... ఇటు కృష్ణా జిల్లా గుడివాడ బుడమేరులో వరద ఉధృతి కొనసాగుతోంది. నందివాడ మండలంలో బుడమేరు పరివాహక గ్రామాలు జలమయమయ్యాయి.

ప్రస్థానం మన దేశం..మన హక్కు తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

శుక్రవారం 06-09-2024

## పాలకుల నిర్లక్ష్యం క్షమించరానిది !

తెలుగు రాష్ట్రాల్లో తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతాఇంతాకాదు. ప్రకృతి ప్రకోపిస్తే..జరిగిన నష్టం కన్నా కేంద్రంలోని పాలకుల తీరు మరీ విస్మయానికి గురి చేస్తోంది. ఇంత జరుగుతున్నా..ప్రజలు ఆవేదన చెందుతున్నా..కట్టుబట్టలతో రోడ్డున పడ్డా కేంద్రంలోని ప్రతినిధులు ఒక్కరంటే ఒక్కరు కదలలేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలన్న వారు కానరాలేదు. దేశంలో ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణ సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఉమ్మడి యంత్రాంగం ఉండాలి. అప్పుడే ప్రజలకు సాయం అందుతుంది. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా...కేంద్రం తీరు ఉంటోంది. గతంలో ఉత్తరాది కావచ్చు..మొన్న వయనాడ్ కావచ్చు..ఇప్పుడు తెలుగు రాష్ట్రాలు కావచ్చు..సాయం అన్నది తక్షణం అందడం లేదని రుజువు చేస్తున్నారు. పదేపదే కోరితే తప్ప హెలికాప్టర్లు రావు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రారు. ఇలాంటి పరిస్థితి ఎందుకన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత విలయ తీవ్రత ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడనిదని అంటున్నారు. వాతావరణ మార్పులు, విచ్చలవిడి ప్రకృతి విధ్వంసం, పర్యావరణ సమతుల్యం కాపాడక పోవడం వటంటివన్నీ కారణంగా చూడాలి. కొన్ని గంటల్లో 20, 30 సెంటీమీటర్ల జడివాన గతంలో ఎప్పుడూ చూసి ఎరగం. నీటి వనరుల నిర్వహణలో ప్రభుత్వాల వైఫల్యం ఆకస్మిక వరదలకు హేతువుగా చూడాలి. బెజవాడ ఇంతగా మునగడానికి బుడమేరు కారణం. బుడమేరు అంశం ఇప్పటిది కాదు. దశాబ్దాలుగా ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇక్కడే కనిపిస్తుంది. పద్ధతీపాడూ లేని విశృంఖల పట్టణీకరణ, విచ్చలవిడి దురాక్రమణలు, రియల్ దందా వంటివన్నీ ఎవరు ప్రభుత్వంలో ఉన్నా ఆగడం లేదని రుజువయ్యింది. వీటిని అరికడితేనే ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలకు రక్షణ. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాని ఇరు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబులు కోరారు. ఇక్కడి కేంద్రమంత్రులు విలయాన్ని చూసి కేంద్రంతో మాట్లాడి జాతీయ విపత్తుగా ప్రకటింపజేయాలి. ప్రధాని మాటలు, శాంతి వచనాలతో సరిపెట్ట కుండా ప్రత్యేకంగా నిధులిచ్చి ఆదుకోవాలి. అప్పటిదాకా ఆగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వరద బాధితులకు ఆపన్న హస్తం అందించాలి. వర్షాలు వరదల వరలన పంటలు నష్టపోయిన రైతులకు సముచిత స్థాయిలో నష్టపరిహారం అందించాలి. వరద బాధిత ప్రాంతాల్లో తాత్కాలిక, శాశ్వత పునరావాస చర్యలు చేపట్టాలి. విపత్తుల సమయంలో అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సబబు కాదు. అందరూ కలిసి ప్రజలు సాధారణ జీవనం సాగించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించి మానవత్వం చాటుకోవాలి. విధ్వంసం రెండు రాష్ట్రాల్లోనూ జరిగింది. ఎపికి చూపిస్తున్న శ్రద్ధ తెలంగాణపై కానరావడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ..ఇక్కడివారు ప్రజలు కాదా అని గుర్తించడం లేదు. గెలిచిన ఎనిమిది మంది ఎంపిలు ఎందుకు అని నిలదీయాలి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కనీసం ఎక్కడా పర్యటించి ప్రజలను ఓదార్చలేదు. ఓట్ల కోసం గల్లీగల్లీతిరిగే నాయకులు ఎక్కడా కానరాలేదు. అధికారంలో ఉన్నవారే తిరగాలి...విపక్షంలో ఉన్నవారు విమర్శించాలి అన్న పద్దతిలో రాజకీయం సాగుతోంది. ఇలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పనిచేస్తున్న ప్రభుత్వంపై బురదజల్లి రాళ్లు వేయడం మానుకోవాలి. అప్పుడే మంచిది. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అంతా కలసికట్టుగా రంగంలోకి దిగాలి. వారికి సాయం చేయాలి. కానీ అలాంటి ఆచారం కొనసాగడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో సృష్టించిన వర్ష బీభత్సం మామూలుగా లేదు. ప్రధానంగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు జల ప్రళయం బారిన పడి చిగురుటాకులా వణికాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు నగరాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖమ్మం, మహబూబాబాద్ పట్టణాలతో పాటు పరిసరాలు దెబ్బతిన్నాయి. రైల్వే లైన్లు కొట్టుకు పోయాయి. రోడ్లు కూడా కొట్టుకు పోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు, చెరువులు ఏకమయ్యాయి. జన జీవనం స్తంభించింది. రోడ్లకు, కాల్వలకు, చెరువులకు గండ్లు పడ్డాయి. హైవేలపైకి వరద నీరు ఉప్పొంగడంతో రవాణా నిలిచిపోయింది. రైళ్లు, బస్సులు, విమానాలు రద్దయ్యాయి. పలు నగరాలు, పట్టణాలు, పల్లెలు భయం గుప్పెట్లో గడుపుతున్నాయి. లక్షల ఎకరాల్లో పంటలు నీటి పాలయ్యాయి. మరీ ముఖ్యంగా బెజవాడ బాధ ఎంత చెప్పినా తక్కువే. రహదారులు తటాకాలను తలపిస్తున్నాయి. మర పడవలే జనాలకు దిక్కయ్యాయి. ఆహారం అందక, తాగు నీరు దొరక్క, చివరికి పసిపిల్లలకు గుక్కెడు పాలు కరువై అలమటిస్తున్న హృదయ విదారక దృశ్యాలు ఎంతటి వారి మనసులైనా తరుక్కుపోతాయి. లక్షల మంది ప్రజలు ముంపులో చిక్కుకొని ఎటూ వెళ్లే దారి లేక తమను రక్షించే వారి కోసం గంటల కొలది ఎదురు చూస్తున్న దయనీయ పరిస్థితి. ఇంతకన్నా విపత్తు ఏముంటుదో చెప్పాలి. ఇది విపత్తు కాదా అన్నది గమనించాలి. ఇంత జరిగినా కేంద్రంలోని బిజెపి పాలకులు కళ్లు తెరవలేదు. భారీ వర్షాలు, వరదలకు ఇప్పటి వరకు 22మంది మృత్యువాత పడ్డారన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక లెక్క. గల్లంతై ఆచూకీ దొరకని వారి సంఖ్య ఉండనే ఉంది. ఒక్క విజయవాడలోనే కొండ చరియలు విరిగిపడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం విషాదం. తెలంగాణలో ఏడుగురు మృత్యువాత పడ్డారు. సహాయంపై ప్రకటన చేసింది. మృతుల కుటుంబాల కు కొంత ఎక్స్‌గ్రేషియో, ముంపు బాధితులకు కొద్దిపాటి నిత్యావసర వస్తువులు, దుస్తులు, ఆహార పొట్లాలు, నీటి ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ముంపులో చిక్కుకున్న వారి కోసం హెలికాప్టర్లను, పడవలను వినియోగిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా విజయవాడలో వరద ప్రాంతాలను సందర్శించి బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఆయన స్వయంగా రంగంలోకి దిగి చేసని ప్రయత్నాలు అభినందించాల్సిందే. వేలాది మంది ఇళ్లూ వాకిళ్లు వదిలేసి కట్టుబట్టలతో సహాయ శిబిరాల్లో తల దాచుకుంటున్నారు. సెప్టెంబర్‌లో బంగాళాఖాతంలో మరిన్ని అల్ప పీడనాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు భీతిల్లుతున్నారు.

# రాసలీలల ఎమ్మెల్యేకు షాక్

## పార్టీ నుంచి సస్పెండ్ చేసిన టిడిపి

అమరావతి,సెప్టెంబర్5 : టీడీపీ మహిళా కార్యకర్తతో అసభ్యంగా ప్రవర్తించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తెలుగుదేశం పార్టీ సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీడీపీ హైకమాండ్ ప్రకటన విడుదల చేసింది. 'వివిధ మాధ్యమాలలో సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఒక మహిళను లైంగికంగా వేధించారని వస్తున్న ఆరోపణలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా పరిగణిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది' అని టీడీపీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదలయ్యింది. కాగా.. సస్పెన్షన్ తరువాత వివరణ తీసుకోవాలని హైకమాండ్ నిర్ణయించింది. ఆరోపణలు తీవ్రత దృష్ట్యా ముందు సస్పెండ్ చేసి తరువాత వివరణ తీసుకోవాలని హైకమాండ్ నిర్ణయం తీసుకోవడం జరిగింది.గురువారం ఉదయం నుంచి ఆదిమూలం వ్యవహారానికి సంబంధించి పెద్ద ఎత్తున కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీనియర్ నేతలు, అధికారులు.. సీఎం నారా చంద్రబాబుకు తెలియజేయగా ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. కఠిన చర్యలు తీసుకోవాలని.. మరోసారి ఇలాంటి తప్పుడు పనులు చేయడానికి భయపడేలా ఆ చర్యలు ఉండాలని ఆదేశించారు. దీంతో.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రధాన కార్యాలయం నుంచి గంటల వ్యవధిలోనే ప్రకటన వచ్చేసింది. ఈ సస్పెన్షన్‌తో తప్పు చేస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందని గట్టిగా హైకమాండ్ వార్నింగ్ ఇచ్చినట్లు అయ్యింది. సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై.. పార్టీకి చెందిన మహిళ కార్యకర్త లైంగిక వేధింపులు ఆరోపణలు చేసింది. కొన్ని ప్రైవేటు వీడియోలను సైతం బాధితురాలు రిలీజ్ చేసింది. గురువారం నాడు హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాకు బాధితురాలు, తన భర్తతో కలిసి వచ్చి ఆదిమూలం లైంగిక వేధింపుల పర్వాన్ని బయటపెట్టింది. తిరుపతిలోని బీమాస్ హోటల్‌లో తనపై లైంగిక దాడి చేశాడని బాధితురాలు వెల్లడించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కు లేఖ రాశానని తెలిపింది. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ ఆదిమూలం తనపై బెదిరింపులకు దిగాడని బాధితురాలు చెప్పింది. తాము కూడా టీడీపీకి చెందిన వారమేనని ఆమె తెలిపింది. ఒకే పార్టీకి చెందిన వాళ్ళము కావడంతో పలు కార్యక్రమాల్లో ఆదిమూలం కలిసేవారని వెల్లడించింది. అలా పరిచయమైన తరువాత తన ఫోన్ నెంబర్ తీసుకున్నాడని తెలిపింది. తన మొబైల్ కు పదేపదే కాల్స్ చేసేవాడని.. తిరుపతిలోని భీమాస్ హోటల్‌లోని రూమ్ నెంబర్ 109 లోకి రమ్మని చెప్పాడని తెలిపింది. అక్కడ తనను బెదిరించి తనపై ఆదిమూలం లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వెల్లడించింది. ఎవరికైనా చెబితే తనతో పాటు కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించాడని తెలిపింది. అలా తనపై మూడుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని వెల్లడించింది. చివరకు ఎమ్మెల్యే ఆదిమూలం నిజరూపాన్ని బట్టబయలు చేయడానికి పెన్ కెమెరా పెట్టుకున్నానని తెలిపింది. లైంగికంగా తన కోరిక తీర్చకుంటే కుటుంబం మొత్తాన్ని అంతం చేస్తానని ఎమ్మెల్యే బెదిరించాడని బాధితురాలు వెల్లడించింది. ఇకపై ఎమ్మెల్యే ఆదిమూలం టీడీపీలో ఉండటానికి అర్హుడు కాదని తెలిపింది. ఆదిమూలం గురించి అందరికీ తెలియాలనే పెన్ కెమెరాలో రికార్డు చేశానని వెల్లడించింది. తన దగ్గర సాక్ష్యాలు ఉన్నాయని ఎమ్మెల్యే 100 సార్లు కాల్ చేశాడని పేర్కొంది. రాత్రులు మెసేజ్‌లు చేసి వేధించేవాడని తెలిపింది. రోజుకు ఒక అమ్మాయితో ఎమ్మెల్యే ఎంజాయ్ చేసేవాడని పేర్కొంది. అందమైన అమ్మాయి కనబడితే చాలు తను తనతో ఉండాల్సిందేనని ఆదిమూలం ఎంతో మందిని టార్చర్ చేశాడని వెల్లడించింది. తిరుపతి భీమా ప్యారడైజ్ హోటల్ ఎమ్మెల్యే నీచ చర్యలకు అడ్డా అని తెలిపింది. ఇలాంటి వాళ్ళన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బాధితురాలు డిమాండ్ చేసింది. ఆయనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవొద్దని పేర్కొంది. ఆదిమూలం తమ ఇంటికి వచ్చాడని ఎవ్వరూ సంబరపడి పోవద్దని.. అలా వస్తే మీ భార్య, పిల్లలపై కన్నేస్తాడని పేర్కొంది. ఆదిమూలం కామాంధుడు, రాక్షసుడని.. అతని నుంచి సత్యవేడులోని పార్టీ మహిళా కార్యకర్తలను కాపాడాలని బాధితురాలు వేడుకొంది.. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న హైకమాండ్ ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

# బుడమేరు పాపం ఎవరిది



విజయవాడ, సెప్టెంబర్ 5, విజయవాడ నగరాన్ని నాలుగు రోజులుగా వరద ముంపుకు గురి చేసిన బుడమేరు వ్యవహారంలో తప్పు ఎవరిదనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. 2005 ఆగస్ట్-సెప్టెంబర్ నెలల్లో చివరి సారి బుడమేరు వరదలు నగరాన్ని ముంచెత్తాయి. వెలగలేరు వద్ద ఉన్న బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం సరిపోక పోవడంతో విజయవాడను వరద ముంచెత్తింది.వెలగలేరు దిగువున కొండపల్లి, కవులూరు, శాంతి నగర్, రాయనపాడు, గొల్లపూడి, షాబాద్, జక్కంపూడి మీదుగా విజయవాడ మీదకు బుడమేరు వరద ప్రవాహం ముంచెత్తింది. 2005లో ఐదారు రోజుల పాటు వరద నీటిలోనే సింగ్ నగర్ ప్రాంతం ఉండిపోయింది. విజయవాడ నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో ఉన్న మురుగు నీటి డ్రైన్లను బుడమేరులోనే కలిపారు. ఈ నీరు దిగువకు కొల్లేరు వరకు ప్రవహించాల్సి ఉంటుంది.బుడమేరు డైవర్షన్ ఛానల్ సామర్థ్యం 11,500క్యూసెక్కులు మాత్రమే కావడంతో ఎగువన ఖమ్మం జిల్లాలో వర్షాలు కురిస్తే ఆ ప్రవాహాన్ని తట్టుకునే సామర్థ్యం 60ఏళ్ల క్రితం నిర్మించిన డైవర్షన్ ఛానల్‌కు లేదు. కృష్ణా నదిలో వరద ప్రవాహం ఉంటే బుడమేరు ప్రవాహాన్ని అందులోకి మళ్లించే అవకాశం ఉండదు. దిగువన విజయవాడలోకి వరద నీటిని వదలాల్సి ఉంటుంది.కృష్ణా నది వరద ప్రవాహంతో సంబంధం లేకుండా గరిష్టంగా 37,500 క్యూసెక్కుల నీటిని కృష్ణా నదిలో కలిపేలా విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వెళ్లే పోలవరం కుడి కాల్వను వెడల్పు చేయాలనే ప్రతిపాదన 20ఏళ్లుగా పూర్తి కాలేదు. విటిపిఎస్‌లో ఉన్న సాంకేతిక అవరోధాలతో పాటు కృష్ణా నదిలోకి వరద ప్రవాహం వెళ్లాలంటే తక్కువ లోతు ఉండే వెడల్పాటి కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉందని 2005లోనే జలవనరుల శాఖ అధ్యయనం చేసింది.2005లో వచ్చిన బుడమేరు వరద ముంపుతో విజయవాడకు జరిగిన నష్టంతో సీపీఐ అనుబంధ అఖిల భారత కిసాన్ సంఘం ఉపాధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు పెద్ద ఎత్తున ఉద్యమించారు. దీంతో బుడమేరు ఆధునీకీరణకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చర్యలు చేపట్టారు. బుడమేరు ప్రవాహాన్ని పోలవరం కుడికాల్వలోకి మళ్లించడం ద్వారా ఈ సమస్యకు తాత్కలికంగా తెరపడింది.బుడమేరు ఆధునీకీకరణ ప్రారంభమైన తర్వాత విజయవాడలో ఉన్న ఆక్రమణలు తొలగించాలని నీటి పారుదల శాఖ ప్రయత్నించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న యూ టర్నింగ్‌లను తొలగించి బుడమేరకు ఆ శాశ్వత రూపం ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ భావించింది. విజయవాడ నగరంతో పాటు ఎనికేపాడు, నిడమానూరు ప్రాంతాల్లో ఉన్న మలుపుల్ని సవరించి బుడమేరును తిన్నగా వెళ్లేలా చేయాలని భావించారు. దీంతో పాటు బుడమేరు కట్టలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి కాలువను వెడల్పు చేయాలని ఇరిగేషన్ శాఖ భావించింది.బుడమేరు ఆధునీకీకరణకు 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికైన కంకిపాడు ఎమ్మెల్యే దేవినేని నెహ్రూ సహకరించలేనదనే విమర్శలు ఉన్నాయి. పోలవరం కుడి కాల్వ నిర్మాణం కొలిక్కి వచ్చిన తర్వాత విజయవాడ వైపు బుడమేరు ఆధునీకీకరణ పూర్తిగా అటకెక్కించారు. బుడమేరు ఆధునీకీకరణలో జరుగుతున్న జాప్యాన్ని 2006లో దేవినేని రాజశేఖర్ తేలిగ్గా కొట్టిపారేశారు. నిధుల కొరత అంశాన్ని అప్పట్లో ప్రాజెక్టులంటే ఇన్‌స్టెంట్ కాఫీ కాదని నెహ్రూ కొట్టి పారేశారు.2009లో అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనకు ముందు బుడమేరు ప్రవాహం అప్పటి కంకిపాడు నియోజక వర్గంలో ఉండేది. కంకిపాడు అసెంబ్లీలోనే విజయవాడ రూరల్ నియోజక వర్గంలో కొన్ని ప్రాంతాలు ఉండేవి. గుణదల ప్రాంతంలో బుడమేరు కాల్వ గట్లపై ఉన్న ఆక్రమణలు తొలగించడం, ఎనికేపాడు, నిడమానూరుప ప్రాంతాల్లో ఉన్న యూటీలను తొలగించి బుడమేరు స్వరూపాన్ని వరద ముంపు లేకుండా చేయాలంటే భూ సేకరణ చేయాల్సి వస్తుందనే కారణంతో ఆ పనులు అర్థాంతరంగా ఆపేశారు. అప్పట్లో ఈ పనుల కోసం దాదాపు రూ. 8.5కోట్ల రుపాయల నిధుల్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినా యూటీలను సరిచేయలేకపోయారు.2009లో వైఎస్సార్ మరణం తర్వాత బుడమేరు అంశం పూర్తిగా తెరమరుగైపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు ఈ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. 2014-19 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో జలవనరుల శాఖకు మైలవరం శాసనసభ్యుడు దేవినేని ఉమా నేతృత్వం వహించారు.ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లాలో మైలవరం నియోజక వర్గంలోనే బుడమేరు ప్రవాహం మొదలవుతుంది.2004-09 మధ్యలో పోలవరం కుడి కాల్వ నిర్మాణం చాలా భాగం పూర్తైంది.రాష్ట్ర విభజన తర్వాత భూసేకరణ పూర్తి చేసి మిగిలిన కాలువ నిర్మాణాన్ని పూర్తి చేశారు. గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా నీటిని కృష్ణాకు తరలించారు. అదే సమయంలో బుడమేరు ఆధునీకీకరణను మాత్రం విస్మరించారు. కుడి కాల్వ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కుల డిశ్చార్జిగా అనుగుణంగా తీర్చిదిద్దలేకపోయారు. 2019-24 మధ్య బుడమేరు అంశాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. 2010 నుంచి సింగ్ నగర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున బుడమేరు పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు వెలియడంతో విజయవాడ నగరంలో మరో కొత్త ప్రాంతం విస్తరించింది. వేల సంఖ్యలో అపార్ట్‌మెంట్లు వెలిశాయి. 20ఏళ్ల తర్వాత దాని ఫలితాన్ని విజయవాడ ప్రజలు అనుభవిస్తున్నారు.

# గజగజలాడిస్తున్న గోదావరి



రాజమండ్రి, సెప్టెంబర్ 5 కృష్ణానది, బుడమేరు వాగు ఉగ్రరూపంతో విజయవాడ మహానగరం గజగజ వణికింది. మునుపెన్నడూ లేనంత వరద ఉగ్రరూపం దాల్చి బెజవాడ నగరాన్ని ముంచెత్తింది. ఎక్కడ చూసినా వరదనీరు పోటెత్తి జనజీవన స్రవంతి అడుగు బయటపెట్టలేని దీనస్థితిలోకి నెట్టింది. 20 మంది ప్రాణాలు బలిగొన్న ఈ వరద బీభత్సం ఇప్పుడిప్పుడే శాంతిస్తోంది. అయితే ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు ఓ పక్క ఎగువ నుంచి వెల్లువలా వస్తోన్న వదర ఉద్ధృతి మరోపక్క భారీ స్థాయిలో వరద నీరు గోదావరికి చేరుతోంది. దీంతో గోదావరిలో భారీ స్థాయిలో వరద ఉద్ధృతి పెరుగుతోండగా భద్రాచలం వద్ద బుధవారం రాత్రి నాటికి 41 అడుగుల స్థాయికి నీటిమట్టం చేరింది. ఇది ఆందోళన కలిగించే అంశం కాగా రాగాల 24 గంటల్లో ఈ వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో అటు తెలంగాణాలోని భద్రాచలం, ఇటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికే భద్రాచలం వద్ద వరద ఉద్ధృతి పెరుగుతుండగా ప్రస్తుతం 41 అడుగుల స్థాయికి వరద ప్రవాహం పెరిగి నిలకడగా ఉంది. ఇది పెరిగే అవకాశం ఉండగా ఈ వరద ప్రవాహం అఖండ గోదావరికి చేరుతోంది. ఈ క్రమంలోనే ధవళేశ్వరం వద్ద వరద ఒరవడి పెరుగుతోంది. ఇదిలా ఉంటే ఏజెన్సీ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగుతున్నాయి. ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బంది లేకపోయినా రాబోయే మూడు రోజుల్లో మొన్నటి తరహా భారీ వర్షాలు కురిస్తే మళ్లీ వాగులు పొంగి గోదావరికి వరదలు పోటెత్తే అవకాశాలున్నాయి.బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురిశాయి. మంగళవారం నుంచి కాస్త తెరుపు ఇచ్చింది వాతావరణం. అయితే కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైన పరిస్థితి తలెత్తింది. మొన్నటి వరకు వదర ముంపుకు గురై ఇబ్బందులు పడ్డ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షంనీరుతో ముంపుకు గురై ఇబ్బందులు తప్పలేదు.. ఇక తూర్పుగోదావరి జిల్లా పరిధిలో రాజమహేంద్రవరంలో భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.. కాకినాడ జిల్లాలోనూ కూడా భారీ వర్షాలకు చాలా కాలనీలు జలమయమయ్యాయి.. గోదావరికి క్రమక్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.. ఉభయగోదావరి జిల్లాల్లోని జిల్లా కలెక్టర్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లు అధికారులను అప్రమత్తం చేస్తూ అత్యవసర సమావేశాలు నిర్వహించారు. భారీ వర్షాలతోపాటు ఎగువ ప్రాంతాల నుంచి గనుక గోదావరికి వరద పోటెత్తితే ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గతేడాది గోదావరికి మూడు సార్లు వరదలు పోటెత్తగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ఈ ఏడాది కూడా వరదలు ఎక్కువసార్లు వచ్చే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు.

## తిరుమలలో కోఆపరేటివ్ ఎలక్షన్స్ హడావిడి

తిరుమల, సెప్టెంబర్ 5తిరుమల అంటే శ్రీ వేంకటేశ్వర స్వామి... స్థానిక ఆలయాలు... తిరుపతి అందాల గురించి తెలుసు కానీ టీటీడీలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. టీటీడీలో ఎన్నికలు ఏంటీ అని అనుకుంటున్నారా?తిరుమల శ్రీవారి దర్శనం కోసం నిత్యం లక్షల మంది భక్తులు తరలివస్తారు. ఆ భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ శాశ్వత ఉద్యోగులు... కాంట్రాక్టర్ ఉద్యోగులు... శ్రీ లక్ష్మి శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగులు సుమారు 16వేల మంది పని చేస్తున్నారు. ఇలా వీరే కాకుండా పారిశుద్ధ్య కార్మికులు ఏజెన్సీ కూడా పని చేస్తుంటుంది. వీరంతా తిరుమల, తిరుపతిలోని టీటీడీ అనుబంధ కార్యాలయాలు, ఆలయాలు, విద్య, వైద్య కేంద్రాల్లో పని చేస్తున్నారు.టీటీడీలో ప్రస్తుతం 7వేల మంది శాశ్వత ఉద్యోగులు పని చేస్తున్నారు. గతంలో 16వేల మంది పని చేసే వారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు సౌకర్యార్థం కో ఆపరేటివ్ సొసైటీ సహకారంతో టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు ( టీటీడీ ఉద్యోగుల కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ) 1939 జులై 7 న ప్రారంభించారు.ఎంప్లాయిస్ బ్యాంకుకు సంబంధించి పూర్వం 9 మందిని ఉద్యోగులు పాలకవర్గంగా ఎన్నుకునే వారు. అధ్యక్షుడిగా టీటీడీ ఈవో, అకౌంట్ ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్ నామినేటెడ్ పదవుల్లో ఉండవాళ్లు. 6 మంది ఉద్యోగులను డైరెక్టర్లుగా సహచర ఉద్యోగులు (బ్యాంకు ఖాతా కలిగిన) వారు ఓటింగ్ విధానంలో ఎన్నుకునే వాళ్లు. ఇలా ఎన్నుకున్న పాలకవర్గం 5 సంవత్సరాల కాలం ఉంటుంది.

# నియోజకవర్గానికి దూరంగా పెద్దిరెడ్డి ఫ్యామిలీ

తిరుపతి, సెప్టెంబర్ 5 ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రాజకీయ రగడ కొనసాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు చేసిన దానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారు సైతం అదే పంథా కొనసాగిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సొంత గ్రామం చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లి, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నది కుప్పం నియోజకవర్గం... ఇక ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా పని చేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గం కలికిరి.. మాజీ మంత్రి గా పని చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు, ఆయన కుటుంబ సభ్యులు తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.గత ఐదేళ్ల కాలంలో వైసీపీ హయాంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిగా జిల్లాను శాసించారు. ఎమ్మెల్యే లు, ఎంపీలు, నాయకులు ఆయన చెప్పిందే చేసేలా మారిపోయింది. వైసీపీ ప్రభుత్వం భారీ ఓటమి చవి చూడడంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి, కుమారుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తప్ప మరెవ్వరు గెలవలేదు. గెలుపులో, పరిపాలనలో పెద్దిరెడ్డి మార్క్ వేసుకున్నా ఓటమిలో మాత్రం ఆయన పాత్ర లేనట్టు వ్యవహరించారు. గత ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ, బీసీవై పార్టీల నాయకులు కాదు కనీసం పార్టీ జెండా కనిపించకుండా చేశారు. వైసీపీ పతనంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇక మొత్తం తిరగబడింది. గతంలో వారు చేసిన పనులు నేడు కూటమి నాయకులు చేసి చూపిస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబం పర్యటన అంటేనే అడ్డుకునేందుకు రోడ్ల పైకి వేస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గంలో పర్యటించాలంటే కూడా దాడులు చేసే పరిస్థితి నెలకొంది. కుప్పం కాకుండా అంగళ్లు, తిరుపతిలో రాళ్ల దాడులు, బీసీవై పార్టీ నాయకులు బొడే రామచంద్ర యాదవ్ పుంగనూరు నియోజకవర్గం పర్యటనలో జరిగిన గొడవలు, పోలీస్ స్టేషన్‌లోకి దూరి మరీ దాడులు ఇలా అనేకం జరిగాయి. నాడు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కొందరిపై కేసులు పెట్టారు. అసలైన వారిని విడిచిపెట్టారని కూడా ప్రచారం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో పర్యటించాలంటే అడ్డుకునేందుకు కూటమి నాయకులు సిద్ధం కావడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలోనే ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారుఆయన కుమారుడు ఒకసారి పుంగనూరు పర్యటనకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ తరువాత ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మాజీ చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న తెలుగు తమ్ముళ్లు రెడప్ప ఇంటిపై రాళ్ల దాడులు, వాహనానికి నిప్పు పెట్టారు. తాజాగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డిను సైతం చంద్రబాబు నాయుడుపై రాళ్ల దాడులు జరిగిన అంగళ్లు ప్రాంతంలో వారు అడ్డుకునేందుకు సిద్దమయ్యారు. పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుని ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. ఇక ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఒక ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న, ప్రజాస్వామ్యంలో ఎమ్మెల్యే వస్తే రాళ్ల దాడి చేస్తామని గులక రాళ్లు పోగు చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది ఇలాగే కొనసాగితే రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంటు పరిధిలో ఆ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలు కాదు నాయకులు, కార్యకర్తలు తిరిగే పరిస్థితి ఉండదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఉద్యాన పంటలకు భారీగా నష్టం

**ఇంకా నీటిలోనే మునిగిన పంటలు**

**భారీగా నష్టపోయిన కౌలుర్రైతులు**

విజయవాడ,సెప్టెంబర్5: అధిక వర్షాలు, వరదలతో కృష్ణా జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ పంటలు నీటిలో మునిగే ఉన్నాయి. పంట ముంపుపై ప్రాథమిక నివేదికలు రూపొందించిన ఆయా శాఖలు తాజాగా నష్టం అంచనాలను రూపొందించేందుకు కసరత్తు మొదలెట్టాయి. ఈ కెవైసి ప్రామాణికంగా సాగే ఈ గణనలో అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు ఊరట ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. భూమి ఉన్న రైతులకన్నా..కౌలురైతులే అధికంగ ఆనస్టపోయారు. కౌలు చెల్లించి పంటలు చేపట్టిన వీరు నిండా మునిగారు. ఖరీఫ్ సీజన్‌లో వరి 85,032 ఎకరాలు, వేరుశనగ, పత్తి, చెరకు, మినుము 2745 ఎకరాల్లో, పసుపు, కంద, మునగ, బొప్పాయి, అరటి, తమలపాకు తదితర ఉద్యాన పంటలు 9250 ఎకరాల్లో ముంపుకు గురయినట్లు ప్రాథమిక అంచనా. జిల్లాలోని 75 శాతం విస్తీర్ణంలోని పంటలను రెండు లక్షల మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఈ సీజన్‌లో 70 వేల మందికి పంట సాగు ధ్రువీకరణ పత్రాలు (సిసిఆర్‌సి) ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నా ఇప్పటికి 56 వేల మందికి మాత్రమే అందాయి. పంట నష్టపరిహారం అందించే క్రమంలో ఇ-క్రాప్, ఇ-కెవైసిలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఇటీవల ఈ క్రాప్ పూర్తయింది. భూ యజమానుల పేరుతోనే పంట భూములకు ఇ-కెవైసి చేశారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో వాస్తవ సాగుదారులను గుర్తించి ఇ-కెవైసి చేస్తేనే కౌలు రైతులకు ఊరట కలుగుతుందని కౌలు రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఎక్కువగా ఉద్యానపంటలు సాగు చేశారు. మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల, పమిడిముక్కల, తోట్లవల్లూరు, కంకిపాడు తదితర మండలాల్లోని నదీ పరివాహక ప్రాంత భూములకు భూ యజమానులు ముందుగానే కౌలు వసూలు చేశారు. అనేక మంది కౌలు రైతులు ఎకరాకు రూ. 40 వేలు ముందుగానే చెల్లించారు. పసుపు, కంద, అరటి, బొప్పాయి, మునగ, వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేశారు. కంద సాగుకు ఎకరాకు రూ. రెండు లక్షలు, మునగ, బొప్పాయి పసుపుకు రూ. లక్ష వరకు వ్యయం అయ్యింది. వరద ముంపునకు గురవ్వడంతో పంట మొత్తం దెబ్బతింది. సొంత భూములున్న రైతులకన్నా కౌలు రైతులు రెట్టింపు నష్టపోయారు. ఈ భూములు సాగు చేసే కౌలు రైతుల్లో అత్యధికులకు సిసిఆర్‌సి కార్డు లేదు. దీంతో క్షేత్రస్థాయిలో కౌలు రైతులు నష్టపోయినా పరిహారం మాత్రం భూ యజమానికి వెళ్లే పరిస్థితి నెలకొంది.కౌలు రైతులను గుర్తించాలని వీరు కోరుతున్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. సిసిఆర్‌సి కార్డు లేదు. కౌలు రైతులను గుర్తించి పరిహారం ఇస్తేనే కొద్దిగా ఊరట దొరుకుతుంది. ఏడాది మార్కెట్‌లో ధర ఆశాజనకంగా ఉందని కొందరు వివిధ రకాల పంట సాగు చేశారు. భూ యజమానికి ముందుగానే ఎకరాకు రూ. 40 వేలు చొప్పున చెల్లించారు. పంట సాగుకు ఎకరాకు రూ. 60 వేలు చొప్పున పెట్టుబడి పెట్టారు. లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న పంట వరదకు మునిగిపోయింది. ముందుగా కౌలు చెల్లించడంతో సాధారణ రైతు కన్నా రెట్టింపు నష్టం వచ్చింది. ప్రభుత్వ ఆదుకోవాలి.

# సత్యవేడు టిడిపి ఎంఎల్ఎ కోనేటి వీడియో వైరల్

**పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసిన ఓ మహిళ**

**తనంటే గిట్టనివారు చేస్తున్న పనిగా ఎమ్మెల్యే కొట్టివేత**

తిరుపతి,సెప్టెంబర్5 : సత్యవేడు టిడిపి ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం రాసలీలల వీడియో లీకైంది. చెల్లి అంటూనే తనపై లైంగికంగా దాడి చేశారని ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలంపై టిడిపి అధిష్టానానికి సదరు మహిళ ఫిర్యాదు చేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయిదే తనంటే గిట్టని వారు చేసిన కుట్రగా ఎమ్మెల్యే చెబుతున్నారు. తనపై పనిగట్టుకుని చేసిన పనిగా కండించారు. ఆదిమూలం ఎంఎల్ఎ అయిన తరువాత తనపై కక్ష గటి అసభ్యకరంగా ప్రవర్తించాడని సదరు మహిళ ఆరోపణలు చేసింది. తనతో వివాహేతర సంబంధం కొనసాగించాలని ఆమెపై ఎంఎల్ఎ ఒత్తిడి తీసుకొచ్చినట్టు ఆరోపణలు చేసింది. పలుమార్లు ఫోన్ చేసి తనని టార్చర్ చేశాడని తెలిపింది. ఎంఎల్ఎ ఆదిమూలం తనని లైంగికంగా వేధిస్తున్నాడని తన భర్తకు చెప్పడంతో కామాంధుడి బుద్ధి చెప్పాలని నిర్ణయం తీసుకున్నామని, పెన్‌లో కెమెరా పెట్టుకొని ఎంఎల్ఎ చెప్పిన బీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు వెళ్లానని తెలియజేశారు. తనతో ఆదిమూలం అసభ్యంగా ప్రవర్తిస్తుండగా వీడియో రికార్డు చేసి తన భర్తకు అప్పుజెప్పడం జరిగిందని వివరించారు. సదరు ఎంఎల్ఎ నుంచి తన కుటుంబానికి ప్రాణభయం ఉందని, ఆదిమూలంపై చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ మారింది. మహిళతో చనువుగా ఉన్న వీడియో వైరల్ పై ఎంఎల్ఎ ఆదిమూలం స్పందించారు. తానేంటో తన పనితనం ఏంటో సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు తెలుసనని టిడిపి ఎంఎల్ఎ ఆదిమూలం తెలిపారు. కావాలనే కొందరు టిడిపి నాయకులు తనపై కుట్ర చేశారన్నారు. ఆమెతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ వీడియో చూస్తే మార్ఫింగ్ చేసినట్టు కనబడుతోందని ఆదిమూలం పేర్కొన్నారు. తనపై రాజకీయంగా కుట్ర జరిగిందని మండిపడ్డారు.

# ఆశ..మనిషిని నడిపిస్తుంది ! (ఆధ్యాత్మికం )

తిరుమల,సెప్టెంబర్5 ): రేపటి రోజున సంతోషం పొంచి ఉందన్న ఆశతో జీవించాలి. అదే జీవన రహస్యం. అర్ధరాత్రి వేళ... భయానకంగా ఉరుముతూ మెరుస్తూ ఉంది. వాతావరణం. గాలీ, వాన! అప్పుడప్పుడూ మెరిసే వెలుగులో మాత్రమే పరిసరాలు కనిపిస్తున్నాయి. ఎక్కడో పిడుగు పడింది. క్షేమంగా క్షణం గడిస్తే చాలు, అన్నట్లుంది వాతావరణం.బిక్కుబిక్కుమంటూ ఓ పాకలో తల దాచుకున్నాడో ఒంటరి యాత్రికుడు. అయినా అతడి మస్తిష్కం వట్టిపోలేదు. ఆశాకిరణాలతో ప్రకాశమానంగా ఉంది. ఎందుకంటే ప్రస్తుత వాతావరణంభీతిగొల్పుతున్నప్పటికీ... అది శాశ్వతం కాదు! కాసేపట్లో గాలివాన వెలుస్తుంది. ఇంకా కొన్ని ఘడియల్లో అలముకున్న కారుచీకటి సైతం వీడిపోతుంది. భానోదయం అవుతుంది. ప్రపంచం తేటపడుతుంది. దైనందిన వ్యాపకాలు ఊపందుకుంటాయి. అదే ప్రపంచ, జీవిత పోకడ! అదే ఆ యాత్రికుడికి తెలిసిన జీవన రహస్యం! అందుకే భవిష్యత్‌పై ఆశతో ఏకాగ్రతతో ఏదైనా పనిచేయాలి. ముందుగా దానిపై ఇష్టం పెంచుకోవాలి. దృఢమైన సంకల్పంతో మనిషి ఎప్పుడైతే సర్వశక్తుల్ని ఒక పనిమీద కేంద్రీకరిస్తాడో దాన్ని అప్పుడే అతడు విజయవంతంగా పూర్తి చేయగలుగుతాడు. ఏకాగ్రతకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. భక్తుడు ఎప్పుడైతే భగవంతుడి పట్ల ప్రేమను పెంచుకుంటాడో అప్పుడు అతడి మనసు భగవంతుడి గురించి ఆలోచించడం ప్రారంభిస్తుంది. ఎందుకంటే, మనం దేన్ని ప్రేమిస్తామో సహజంగా దానిమీదే మనసును ఏకాగ్రం చేస్తాం. మనసు దేనిపై ఏకాగ్రమవుతుందో దాని లక్షణాలే పుణికిపుచ్చుకొంటాం. భగవంతుడిపై మనసును ఏకాగ్రం చేసినప్పుడు భగవంతుడి లక్షణాలే జీర్ణించుకుంటాం. భగవద్గీత వాటినే దైవీ సంపద అని పేర్కొంది.

# ఈరోజు భారతీయ ఉద్యమ కారిణి, జర్నలిస్టు, ప్రగతిశీల వాది, హేతువాది గౌరీ లంకేష్ వర్ధంతి



గౌరీ లంకేష్ ( 29 జనవరి 1962 5 సెప్టెంబరు 2017 ) భారతీయ జర్నలిస్టు, ఉద్యమకారిణి. ఆమె భావ ప్రకటన స్వేచ్ఛ కోసం, మానవ హక్కుల కోసం పోరాడారు. ఆమె కుల వ్యవస్థను విమర్శించారు; మూఢాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. మితవాద మత తీవ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు, మహిళల హక్కుల కోసం ప్రచారం చేసినందుకు మరియు కుల ఆధారిత వివక్షను వ్యతిరేకించినందుకు ఆమెను అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రా ఇన్ వార్ ( అన్నా పొలిట్‌కోవ్‌స్కాయా అవార్డు తో సత్కరించింది. ఆమె సెప్టెంబరు 5, 2017 న మత దురహంకారుల చేతిలో హత్యకు గురయ్యారు.ఆమె బెంగళూరుకు చెందిన లంకేష్, ఇందిరల మొదటి కుమార్తె. తండ్రి లంకేష్ తన పేరుతోనే 'లంకేష్ పత్రికె' అనే కన్నడ వార పత్రికను నడిపారు. గౌరీ చిన్నప్పటినుంచే జర్నలిజంపై ఆసక్తి కనబరిచారు. పలు ఇంగ్లీష్, కన్నడ పత్రికల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలపై కథనాలను అందించారు. గౌరీ లంకేష్ కన్నడ నాట ప్రముఖ పాత్రికేయురాలు. మితవాదులు, హిందూత్వవాదులపై లౌకిక కోణంలో విమర్శలు చేసే పాత్రికేయురాలిగా ఆమె ప్రసిద్ధి గాంచారు.గౌరీ బెంగళూరులోని టైమ్స్ ఆఫ్ ఇండియాలో జర్నలిస్టుగా తన వృత్తిని ప్రారంభించారు. తరువాత, ఆమె తన భర్త చిదానంద్ రాజ్‌ఘట్టతో కలిసి ఢిల్లీకి వెళ్లారు. కొంతకాలం తర్వాత, ఆమె బెంగళూరుకు తిరిగి వచ్చారు. అక్కడ ఆమె తొమ్మిదేళ్లు సండే మ్యాగజైన్‌కు కరస్పాండెంట్‌గా పనిచేశారు. 2000లో ఆమె తండ్రి మరణించే సమయానికి, ఆమె ఢిల్లీలోని ఈనాడు తెలుగు టెలివిజన్ ఛానెల్‌లో పనిచేస్తున్నారు. ఈ సమయానికి, ఆమె తన జీవితంలో 16 సంవత్సరాలు జర్నలిస్ట్‌గా గడిపారు.అనంతరం తన తండ్రి స్థాపించిన "లంకేష్ పత్రికే" వార్తాపత్రికను సోదరుడు ఇంద్రజిత్‌తో కలిసి కొన్నేళ్లు నడిపారు. ఆ తర్వాత తన సొంత వార్తా పత్రిక "గౌరీ లంకేష్ పత్రికే"తో పాటు పలు ప్రచురణలను ప్రారంభించారు.ధైర్యశాలిగా, ముక్కుసూటిగా మాట్లాడే పాత్రికేయురాలిగా ఆమె ప్రసిద్ధి గాంచారు. ప్రముఖ సినీ దర్శకురాలు, అవార్డు గ్రహీత కవితా లంకేష్ ఆమె సోదరి. తండ్రి లంకేష్ ప్రముఖ వామపక్ష కవి, రచయిత. 2017 సెప్టెంబరు 5 సాయంత్రం రాజేశ్వరి నగర్ లోని ఆమె ఇంటి వద్ద గుర్తు తెలియని ముగ్గురు దుండగులు గౌరీని కాల్చి చంపారు. ఆమెపై ఏడు బుల్లెట్లను కురిపించారు. ఆమె అప్పటికప్పుడే మరణించారు. నేరస్తులు ఒక టూ వీలర్ పై పారిపోయారు. ఆమె హత్యను పలువురు రాజకీయ నాయకులు ఖండించారు. గౌరీకి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలలో ఆమె కుటుంబం ఎటువంటి మతపరమైన ఆచారాలను పాటించలేదు.గౌరి లంకేష్ మూఢాచారాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించారు. సమాజంలోని అసమానతలు, దురాచారాల నిర్మూలనకు నడుం కట్టిన పోరులకు, వారు సాగించిన ఆందోళనలకూ లంకేష్ పత్రికతో ప్రచారం ఇచ్చారు. గత దశాబ్దమున్నర కాలగమనంలో కన్నడ నాట జరిగిన అనేక ప్రజా ఉద్యమాలతో మమేకమయ్యారు. లింగాయత వీరశైవ వివాదంలో లింగాయత వాదానికి దన్నుగా నిలిచారు. ఎంగిలాకులపై పొర్లు దండాలు పెట్టించే దుష్ట ఆచారానికి వ్యతిరేకంగా సాగిన పోరాటానికి మద్దతిచ్చారు. బాబాబుడాన్ గిరి దత్త పీఠం వివాదంలో సంఘపరివార్ శక్తుల దూకుడును అడ్డుగడుగునా అడ్డుకునేందుకు, మత సామరస్య సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. సమ సమాజ స్థాపనకు కాగడాలైన వారి వెలుగుబాటలోనే అడుగులేస్తున్నానని తన విధానాల్ని గట్టిగా సమర్థించుకున్నారు. ప్రజాందోళనల్లో పాల్గొనే యువ కార్యకర్తల్ని కన్న బిడ్డలుగా భావించారు. దళిత యువజన కార్యకర్త జిగ్నేశ మేవాని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకుడు కన్నయ్యలాల్‌ను తన దత్త పుత్రలని చెప్పుకొన్నారు. నవంబర్ 2014లో, కాంగ్రెస్ నేతృత్వంలోని కర్నాటక ప్రభుత్వం నక్సలైట్లను హింసను విడిచిపెట్టి, లొంగిపోయేలా వారిని ఒప్పించే లక్ష్యంతో నియమించిన కమిటీలో గౌరీని సభ్యురాలుగా నియమించింది.అణగారిన వర్గాల కోసం పోరాడే వారిపై గౌరీ ఎనలేని ప్రేమాభిమానాల్ని ప్రదర్శించారు. కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లోనూ ప్రదర్శించారు. పత్రికారచనతోపాటు ప్రజాందోళనల క్రియాశీల కార్యకర్త, నేతగానూ జోడు గుర్రాల స్వారీని అప్రతిహతంగా సాగించి రెండు రంగాల్లోనూ చెరగని ముద్ర వేశారు. మూఢనమ్మకాలను తీవ్రంగా వ్యతిరేకించే గౌరీ, దేవాలయాల్లో జరిగే మూఢనమ్మకాలను విమర్శిస్తూ ఎన్నో కథనాలు ప్రచురించారు. దీంతో ఓ వర్గం నుండి వ్యతిరేకతను ఎదుర్కొనాల్సి వచ్చింది. 2008లో పలువురు హిందుత్వ నాయకులపై రాసిన కథనాలకు గాను రెండు పరువునష్టం కేసుల్లో కోర్టు ఈమెను దోషిగా పేర్కొంది. ఇందుకు గానూ ఆరు నెలల జైలుశిక్షకు ఆదేశించింది. అయితే, కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.ప్రస్తుతం గౌరీ హత్య కేసు బెంగళూరులో ఒక కోర్టులో నెలకి ఒక వారం చొప్పున విచారణ జరుగుతోంది. ఇప్పటికీ 530 మంది సాక్షులలో 137 మందిని మాత్రమే విచారించారు( హిందూ డైలీ తాజా రిపోర్ట్). కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురికి కర్ణాటక హైకోర్టు జూలై 2024 లో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.ఆనంద్ పట్వర్ధన్ నిర్మించిన వివేక్-రీజన్ అనే డాక్యుమెంటరీ మినీ-సిరీస్‌లో నరేంద్ర దభోల్కర్ , ఓఓ కల్బుర్గి మరియు గోవింద్ పన్సారే వంటి ఇతర హేతువాదుల హత్యలతో పాటు గౌరీ హత్య కూడా చూపబడింది.గౌరీ లంకేష్ జీవితం, రచనలు ప్రగతి శీల ఉద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయకం.

# బోరుమంటున్న బెజవాడ





విజయవాడ, సెప్టెంబర్ 5, అవును విజయవాడకు వచ్చిన కష?టం మామూలుది కాదు. వాణిజ్య రాజధానిగా ఉన్న విజయవాడ గత నాలుగు రోజుల నుంచి వ్యాపారాలన్నీ కోల్పోయాయి. ఒకటి కాదు రెండు కాదు.. వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. నష్టం అంచనా వేయడానికి కూడా కూడా అవకాశం లేకుండా పోయింది. నాలుగు రోజుల నుంచి పడిన భారీ వర్షాలు... ప్రకాశం బ్యారేజీ నుంచి పదకొండు లక్షల క్యూసెక్కుల నీరు ఒక్కసారిగా విడుదల కావడంతో విజయవాడ సగం మునిగిపోయింది. మునగడం అంటే మామూలుగా కాదు... నీళ్లలోకి నీరు చేరింది. మొదటి అంతస్తులోకి కూడా నీరు వచ్చిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెప్పకనే తెలుస్తుంది. విజయవాడ అంటేనే ముందుగానే గుర్తుకు వచ్చేది లారీలు. లారీలు, బస్సులు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఈ బిజినెస్ పూర్తిగా పడిపోయింది. లారీలు సరుకులను తీసుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లి వస్తుంటాయి. కొన్ని వేల సంఖ్యలో లారీలు నాలుగు రోజులు స్టాండ్ లలోనే ఉన్నాయి. దీంతో తమకు తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిందని లారీ యజమానుల సంఘం చెబుతుంది. ఒక్క లారీ కూడా కదలలేని పరిస్థితి. రహదారులన్నీ జలమయం కావడంతో పాటు జాతీయ రహదారులపైకి కూడా నీరు చేరడం, అనేక చోట్ల గండ్లు పడటంతో లారీలన్నీ నిలిచిపోయి తమకు లక్షల రూపాయల్లో నష్టం తెచ్చిపెట్టిందని, దీనిని పూడ్చేదెవరని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక ప్రయివేటు బస్సులు కూడా అంతే. ప్రయివేటు బస్సు సంస్థలు విజయవాడ కేంద్రంగా ఎక్కువగా తిరుగుతున్నాయి. ట్రావెల్స్ సంస్థలు అన్నీ నాలుగు రోజులు మూతపడ్డాయి. ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో తమకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని చెబుతున్నారు. ఇక కాళేశ్వరరావు మార్కెట్ కోస్తాంధ్రలోనే అతి పెద్ద మార్కెట్. హోల్ సేల్ వ్యాపారాలున్నాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి చిరు వ్యాపారులు వచ్చి ఇక్కడ కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. కానీ ఆ మార్కెట్ పూర్తిగా నాలుగు రోజుల నుంచి మూతపడి పోయింది. వ్యాపార సంస్థలు గేట్లుకూడా తెరవడం లేదు. ఈ నష్టం కోట్లలో ఉంటుందని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. విజయవాడ ఫుడ్ బిజినెస్ కు ఫేమస్. పర్యాటకులతో పాటు ప్రతి రోజూ విజయవాడకు వచ్చే వారితో హోటళ్లన్నీ కళకళలాడుతుంటాయి. కానీ భారీ వర్షాలు, వరదలతో ఈ బిజినెస్ కూడా పూర్తిగా దెబ్బతినింది. దాదాపు ప్రతి హోటల్ లో ఇదే పరిస్థితి. కనీసం పట్టుమని పది మంది కూడా హోటల్ కు వచ్చి భోజనం చేయలేదని వారు చెబుతున్నారు. ఇక లాడ్జీలు మాత్రం కొంత నిండిపోయాయి. విల్లాల్లోకి, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు రావడం, విద్యుత్ సౌకర్యం లేకపోవడం, మంచి నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో విజయవాడకు చెందిన సంపన్నులు మాత్రం లాడ్జిలకు వచ్చి తలదాచుకున్నారు. నేడు నీరు తగ్గడంతో వారి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. మొత్తం మీద బెజవాడలో వ్యాపారాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఎన్నడూ చూడని బాధలను గత నాలుగు రోజుల నుంచి విజయవాడ ప్రజలు చూశారు. ఒకరకంగా నరకాన్ని అనుభవించారు. తినడానికి తిండి లేదు. తాగడానికి నీరు లేదు. అంత వరదలోనూ వర్షం కురవాలని కోరుకున్నవారు అధికంగా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే వర్షపు నీటితోనైనా తమ గొంతులను తడుపుకుందామన్న భావన వారిలో కలిగింది. బాధితులు ఇప్పుడు బయటకు వచ్చి తాము పడ్డ బాధలు చెబుతుంటే కన్నీరు ఆగడం లేదు. అందుకే బెజవాడను వదలి వెళ్లిపోతున్నామని చెబుతున్నారు. మరోవైపు చిన్న పిల్లలు పాల కోసం ఏడుస్తున్నారు. వారిని ఓదార్చడం ఎవరి వల్ల కావడం లేదు.మానవ తప్పిదమే కాదు. ఎందుకంటే విజయవాడలో ఇంత స్థాయిలో ఎప్పుడూ భారీ వర్షాలు పడలేదు. అయితే ప్రభుత్వం కూడా సరైన సమయంలో ప్రజలను అప్రమత్తం చేయకపోవడం కూడా ఒక తప్పుగానే చూడాలి. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి కింది స్థాయి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకూ కష్టపడ్డారు. వారిని ఓదార్చేందుకు ప్రయత్నించారు. భరోసా కల్పించడంలో సక్సెస్ అయ్యారు. అయితే కొన్ని ప్రాంతాలకు ఆహార పదార్థాలను, మంచినీటిని, పాలను అందించలేకపోయారు. ఇందుకు అధికారుల తప్పిదమో, ప్రభుత్వ వైఫల్యమో అని చెప్పలేం.ఎందుకంటే అధికారంలో ఎవరున్నా ఇదే పరిస్థితి ఉంటుంది. అలాగే అధికారుల్లో కూడా అంతే. ప్రభుత్వాలతో పనిలేదు. వారి విధి నిర్వహణలో భాగంగా తమకు అప్పగించిన డ్యూటీని చేస్తారు. కానిస్టేబుల్ నుంచి రెవెన్యూ ఉద్యోగి వరకూ ఎవరైనా బాధితులకు సాయం చేయాలనే ఉంటుంది. కానీ సహకరించని పరిస్థితులు ఉంటాయి. బుడమేరు పొంగి కొన్ని ప్రాంతాలకు బోట్లు కూడా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు ఎనిమిది అడుగుల నీరు రావడంతో శివారు ప్రాంతాలకు ఆహార పదార్థాలను చేరవేయలేకపోయారు. అందుకు కారణం మొదటి రోజు బోట్లు అందుబాటులో లేకపోవడం. రెండో రోజు మర బోట్లు వచ్చినా అవి అన్ని ప్రాంతాలకు చేరుకోలేకపోవడంతో ఫుడ్ మెటీరియల్ ను చేర్చలేకపోయామని చెబుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. బాధితుల సంఖ్య. ఇది మూడున్నర లక్షల మంది. మూడున్నర లక్షల మందికి ప్రతి రోజూ ఆహార పదార్థాలను, తాగేందుకు నీటిని అందించాలంటే మానవ సాధ్యం కాదు. అందరినీ ఒక చోట చేర్చగలిగితే వారికి భోజనం అందించవచ్చు. కానీ వారి ఇళ్లకు వెళ్లి అందించాలంటే అది ఎవరివల్లా కాదని ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుంది.

# మళ్లీ బుడమేరు టెన్షన్

విజయవాడ, సెప్టెంబర్5, బుడమేరులో మళ్లీ వరద ఉద్ధృతి పెరుగుతోంది. వలుచోట్ల గండ్లు పడటంతో అధికార యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది.యుద్ధప్రాతిపదికన గండ్లు పూడ్చే ప్రయత్నాల్లో అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో? మంత్రి లోకేశ్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.బుడమేరులో వరద ఉద్ధృతి పెరగటంతో విజయవాడ నగరంలోని ముంపు ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ జక్కంపూడి, సింగ్ నగర్ ప్రాంతాలకు వరద నీరు చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. శాంతినగర్ గండిని పూడ్చే పనులు ముమ్మరమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బుడమేరు గండి పూడ్చే పనులను మంత్రి నిమ్మల రామానాయుడు కలిసి లోకేశ్ పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేసి మొదటి గండి పూడ్చారు. గత ఐదేళ్లలో కనీస మరమ్మత్తుల పనులు కూడా చెయ్యకపోవడమే గండ్లు పడటానికి ప్రధాన కారణమని అధికారులు వివరించారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు.ఆ తర్వాత బుడమేరు గండి పూడ్చే పనులను డ్రోన్ లైవ్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతమయ్యేలా చూస్తున్నారు. ప్రధానంగా 2,3 వంతెనల వద్ద పడిన గండ్ల నుంచే వరద నీరు అజిత్ సింగ్ నగర్లోకి ప్రవేశిస్తోంది. ఈ నేపథ్యంలో వీటిని పూడ్చి వేయడమే లక్ష్యంగా మొత్తం యంత్రాంగం అంతా పనిచేస్తోందని మంత్రి లోకేశ్ తెలిపవిజయవాడకు బుడమేరు చాలా సమస్యగా తయారైందన్నారు సీఎం చంద్రబాబు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారిందని చెప్పారు. "బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అటు కృష్ణానది, ఇటు బుడమేరు రెండూ కలిసి విజయవాడను ముంచెత్తాయి. గత ఐదేళ్లపాటు ఏం చేశారని వైసీపీ నేతలను ప్రశ్నిస్తున్నాం. వాగులను కబ్జా చేయడమే ఈ దుస్థితికి కారణం. ఆఖరికి పోలవరం కాలవలోనూ మట్టి తవ్వేశారు. ఇంత చేసి, ఇప్పుడు ఎదురు దాడి చేస్తున్నారు. బుడమేరు నీరు కొల్లేరు, కృష్ణానదికి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. బుడమేరు ప్రవాహ దారిలో కాలువలు, వాగుల్లో కబ్జాలు తొలగిస్తాం. ఇలాంటి విపత్తులను అందరూ సమిష్టిగా ఎదుర్కోవాలి. వరద బాధితులు అందరికీ న్యాయం చేస్తాం" అని స్పష్టం చేశారు.ప్రైవేటు బోట్లు వాళ్ళు డబ్బులు వసూలు చేస్తే కేసులు పెడతామని చంద్రబాబు హెచ్చరించారు. అరెస్ట్ లు కూడా చేపిస్తామన్నారు. కూరగాయలు, నిత్యావసర వస్తువులు అధిక ధరకి అమ్మితే, కఠిన చర్యలు ఉంటాయన్నారు. రేపటి నుంచి ప్రభుత్వమే తక్కువ రేటుకి కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి ఎదురుగాలి

ఏలూరు, సెప్టెంబర్ 5, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి ఎదురుగాలి వీస్తోంది. ఇప్పటికే ఏలూరు కార్పొరేషన్‌ను కోల్పోయిన వైసీపీ.. ఇప్పుడు జడ్పీ పీఠాన్ని చేజార్చుకునేలా కనిపిస్తోందంటున్నారు. కొద్ది రోజుల క్రితం జరిగిన జడ్పీ సమావేశంలో వైసీపీ జడ్పీటీసీల తీరును గమనిస్తే? మెజార్టీ సభ్యులు కూటమిలో చేరేందుకు సిద్ధమనే సంకేతాలు పంపినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. జడ్పీ చైర్ పర్సన్ గంట పద్మశ్రీతో సహా దాదాపు 20 మంది జడ్పీటీసీలు నేడోరేపో? కూటమితో జట్టు కట్టేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జిల్లాలో వైసీపీ వ్యవహారాలను పట్టించుకునే వారు లేకపోవడం, తమ పదవీకాలం ఇంకా రెండేళ్లు ఉండటం వల్ల ప్రభుత్వ సహకారం కోరుతున్న జడ్పీ చైర్‌పర్సన్ టీడీపీలో చేరాలని ఆ పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి నిమ్మల రామానాయుడు సైతం జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీని పార్టీలో చేర్చుకునేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జిల్లాలో మొత్తం 15 స్థానాలను కూటమి పార్టీలు కొల్లగొట్టాయి. అయినప్పటికీ జిల్లా పరిషత్ కూడా తమ చేతిలో ఉండాలని భావిస్తున్నారు కూటమి నేతలు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు జరగాలంటే స్థానిక సంస్థల్లో బలం ముఖ్యమని భావిస్తున్నారు. ఈ కారణంతోనే ఏలూరు కార్పొరేషన్‌ను టీడీపీ తన ఖాతాలో వేసుకుంది. ఇక జడ్పీని గుప్పిట పెట్టుకోవాలని నిర్ణయించింది. చైర్‌పర్సన్ పద్మశ్రీ టీడీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకోగా, 20 మంది జడ్పీటీసీల్లో కొందరు జనసేన, మరికొందరు టీడీపీ అంటున్నారంటున్నారు. స్థానికంగా వారి రాజకీయ అవసరాలు, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 48 జడ్పీటీసీ స్థానాలు ఉండగా, ప్రస్తుతం వైసీపీకి 46 మంది సభ్యుల బలం ఉంది. టీడీపీ, జనసేనకు చెరో సభ్యుడు ఉన్నారు. ఇక జడ్పీ చైర్ పర్సన్‌తోపాటు 20 మంది కూటమిలో చేరితే జడ్పీ కూటమి పరమైనట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా జడ్పీలో ఓటు హక్కు ఉన్నందు వల్ల 20 మంది జడ్పీటీసీలు పార్టీ మారితే? ఎమ్మెల్యేల బలంతో సునాయాశంగా జడ్పీ పీఠాన్ని చేజిక్కుంచుకోవచ్చని లెక్క వేస్తున్నారు. ఐతే జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ చేరికను టీడీపీలోని ఓ ప్రముఖ ఎమ్మెల్యే వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ ఎమ్మెల్యే అభ్యంతరం వల్లే చేరిక ఆలస్యమైందని? లేని పక్షంలో ఇప్పటికే జడ్పీలో పసుపు జెండా ఎగిరేదని అంటున్నారు.జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ భర్తకు టీడీపీ ఎమ్మెల్యేకు మధ్య ఎన్నికల సమయంలో తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే సదరు ఎమ్మెల్యే? జడ్పీ చైర్ పర్సన్ చేరికను వ్యతిరేకిస్తున్నట్లు చెబుతున్నారు. ఐతే మంత్రి నిమ్మల రామానాయుడు మాత్రం జడ్పీపై టీడీపీ జెండా ఎగరేయాలనే పట్టుదలతో ఎవరు వచ్చినా కాదనకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ విషయమై మంత్రి నిమ్మల? సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది.జడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు జడ్పీటీసీలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతున్నా, వైసీపీలో మాత్రం ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. ఉమ్మడి జిల్లా రెండుగా విభజన కావడంతో ఇద్దరు నేతలు రెండు పార్టీల అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఉమ్మడి జిల్లాలో కొన్ని మండలాలు తూర్పు గోదావరి జిల్లాలోకి వెళ్లాయి. దీంతో జడ్పీటీసీలతో మాట్లాడే బాధ్యత ఎవరు తీసుకోవాలనేది వైసీపీ తేల్చుకోలేకపోతోంది. ఏలూరు జిల్లా అధ్యక్షుడుగా పనిచేసిన మాజీ మంత్రి ఆళ్ల రాజీనామాతో కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు ఏలూరు బాధ్యతలు అప్పగించారు.కైకలూరు ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ గతంలో కృష్ణా జిల్లాలో ఉండేది. దీంతో దూలం నాగేశ్వరరావుకు ఉమ్మడి జిల్లా వ్యవహారాలపై పట్టు లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో చొరవ తీసుకోవాల్సిన మాజీ మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, శ్రీరంగనాథ రాజు వంటి వారు మాకెందుకులే అన్నట్లు మౌనాన్ని ఆశ్రయించారు. ఈ కారణంగా తమను పార్టీలో ఎవరూ పట్టించుకోవడం లేదనే అసంతృప్తి క్యాడర్‌లో పెరిగిపోతోంది.

# చైతన్య ఎం యు పి స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.

సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం.





నంద్యాల/రుద్రవరం-శ్రీప్రస్థానం:-మండల కేంద్రం రుద్రవరంలోని చైతన్య ఎం యు పి స్కూల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ జబ్బార్, హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ జబ్బార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మంచి నడవడికతో మంచి విద్యాబుద్ధులు పొంది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని కొనియాడారు. హెడ్మాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క జీవిత చరిత్రను విద్యాభ్యాసాన్ని వివరించి మన రాష్ట్ర తొలి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శప్రాయుడు మరియు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ వృత్తికి మంచి గౌరవం రావడానికి తాను ఎంతో కృషి చేశాడని కొనియాడారు. కనుక ఈరోజు భారతదేశమంతా ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ చాలా సంతోషకర విషయమని అలాగే ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేసే అవకాశం ఈరోజున విద్యార్థులకు రావడం మరియు విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గుర్తు చేసుకోవడానికి ఇది ఒక మంచి దినముగా భావించి, తమ యొక్క భవిష్యత్తుకి మంచి పునాదులు వేసేటువంటి ఉపాధ్యాయులకు ఈరోజు చాలా ముఖ్యమైన రోజుగా భావించాలని కొనియాడారు. చివరగా విద్యార్థులందరూ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల యాజమాన్యం తమ పాఠశాలలో పనిచేసేటువంటి ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేసి, తగిన సలహాలు ఇవ్వడమైనది.

# నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కాటసాని రాంభూపాల్ రెడ్డి



శ్రీ ప్రస్థానం-గడివేముల :- సెప్టెంబర్ 6:- వైయస్సార్సీపీలో కీలక పదవులకు నియామకాలు జరిగాయి. రెండు జిల్లాల అధ్యక్షులతోపాటు కీలక విభాగాలకు నియామకాలు చేస్తూ గురు వారం సాయంత్రం ఒక ప్రకటన విడుదలయ్యింది. పార్టీ అధినేత మాజీ సీఎం వై యస్ జగన్ మోహన్ రెడ్డి అదేశాలనుసారం నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కాటసాని రాంభూపాల్ రెడ్డి ని నియమించింది.

# వరద బాధితులకు టిడిపి నాయకులు సహాయం..

దొర్నిపాడు,సెప్టెంబరు:05, శ్రీ ప్రస్థానం న్యూస్:- విజయవాడలో వరద సహాయక చర్యల కోసం ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు దొర్ని పాడు మండల పరిధిలోనీ చాక రాజు వేముల, రామ చంద్రా పురం గ్రామాలకు చెందిన పలువురు టీడీపి నాయకులు కలిసి తమ సొంత నిధులను ఎవరికితోచినంత వారు జమచేసిన మొత్తం నగదు సొమ్ము సుమారు రూ .53 వేలు గురువారం ఆల్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు అంద జేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి ధన్యవాదాలు తెలిపారు. మానవత దృక్పథంతో ప్రతిఒక్కరూ ముందుకొచ్చి సహాయం అందించాలన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సొసైటీ ఛైర్మెన్ సిద్ది సత్యం, ఆయా గ్రామాల దయానంద రావు ,తెలుగుదేశం నాయకులు, లింగోట్ల వెంకట నాయుడు గారు,తమ్మినేని పుల్లయ్య నాయుడు,ఎండురి గోపాల్ నాయుడు,, ఎం, కృష్ణ గుర్రప్ప యాదవ్, నారాయణస్వామి,బర్గెల నరసింహుడు గారు, కోనయ్య గారి శ్రీనివాసులు,పాల్గొన్నారు.



# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు.

## ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-రుద్రవరం; ఆదర్శ పాఠశాల మరియు కళాశాల యందు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన,స్కూల్ ఛైర్మన్ బి. ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూతమ వృత్తినే పవిత్ర కార్యంగా భావించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజ సేవకులుగా, నవభారత ప్రగతిశీల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రూప శిల్పులుగా రూపొందిస్తున్నామన్నారు. అలాగే ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులందరు కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయ దినోత్సవనీ సందర్భంగా ,ఉపాధ్యాయ బృందానికి గేమ్స్ పెట్టారు.విద్యార్థిని, విద్యార్థులు కలిసి అందరినీ ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నందు వైస్ ప్రిన్సిపల్ సురేష్ కుమార్, జాన కిరణ కుమార్,సతీష్,సుధాకర్ బాబు,రాజ్ నారాయణ్, ఖలీల్ అహ్మద్,ఎస్తేర్ జాయిని, వసుంధర, జ్యోత్స్న,శిరీష బాయ్,వి. డి శ్రీనివాసులు,మధు,చవాన్,అను రాధ,విజయ లక్ష్మి, వెంకట రమణ,లలిత,హరి, జ్యోతి ప్రియా,నిర్మల, షబ్బీర్, సునీత,అమల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం కలిసి స్కూల్ ఛైర్మన్ బి. ప్రసాద్ ను ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య గమనిక:- ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు నేషనల్ టాలెంట్ సెర్చ్ వారి బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరూ ఆయనను అభినందించారు.




# దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిత్యావసర సరుకులు పంపిణీ

## గొమ్ముగూడెంలో 100 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు.

## 8309703949 ఫోన్ నెంబర్ తో కంట్రోల్ రూం ఏర్పాటు..





కుకునూరు (శ్రీ ప్రస్థానం) సెప్టెంబర్ 5 :- గోదావరి వరద్దలు వలన గొమ్ముగూడెం గ్రామము లోని 100 కుటుంబాలకు చెందన 300 మందిని దాచారం ఆర్ ఓ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంపుకు తరలించడం జరిగిందని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె.అద్దయ్య తెలిపారు. గురువారం కుకునూరు మండలం గొమ్ముగూడెంకు చెందిన వరద బాధితులకు దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిత్యావసర వస్తువులను ఆర్డీఓ కె. అద్దయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనేజరు కె. బాబ్జి, స్థానిక నాయకులు బొరగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని గమనిస్తూ అందుకు తగిన విధంగా సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గొమ్ముగూడెంలో 220 కుటుంబాలకు గాను ఇప్పటికే 100 కుటుంబాలు రిలీఫ్ కేంద్రాలకు రాగా మిగిలిన వారిని కూడా తరలించడం జరుగుతుందన్నారు. లచ్చిగూడెం గ్రామస్తులకు రోడ్ కట్ ఆఫ్ అయ్యే పరిస్థితి ఉన్నందున అక్కడ 120 కుటుంబాల వారికి కుటుంబానికి 25 కేజీల చొప్పున 3750 కేజీల బియ్యం,ఒక కేజీ కందిపప్పు చొప్పున 150 కేజీలూ,ఒక కేజీ పంచదార చొప్పున 150 కేజీలు, ఒకలీటర్ పామాయిల్ చొప్పున 150 లీటర్లు, ఒక కేజీ ఉల్లిపాయిలు చొప్పున 150 కేజీలు మరియు ఒక కేజీ బంగాళదుంప చొప్పున 150 కేజీలు, 5 వేల మంచినీటి ప్యాకెట్లు ఉచితముగా పంపిణీ చేస్తున్నామన్నారు. (రిలీఫ్ క్యాంపు) లోకి వచ్చిన గొమ్ముగూడెం గ్రామ బాధిత కుటుంబాల వారికి భోజన సదుపాయం కల్పించుటకు అన్ని రకాల ఏర్పాట్లు చేయుట జరిగినది.భద్రాచలం లో గురువారం సాయంత్రం 5 గంటల నాటికి 45.50 అడుగులు వరద నీటిమట్టం నమోదైనందున రెండవ ప్రమాద హెచ్చరికకు చేరితే అందుకు అవసరమైన ముందస్తు కార్యాచరణ కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి సూపర్ వైజర్ ఆఫీసర్లగా మండల లెవెల్ అధికారులను నియమించడమైనదన్నారు. మండలములో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాల రిలీఫ్ క్యాంపు) లకు తరలించుటకు 10 మోటర్ బొట్లును సిద్ధముగా ఉంచడమైనదన్నారు. 35 ట్రాక్టర్లు కూడా సిద్దనీ చేశామన్నారు. మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శానిటేషన్ పై కూడా దృష్టి పెట్టామన్నారు. తహశీల్దారు కుకునూర్ వారి కార్యాలయములో ప్రజలు సౌకార్యర్థం 8309703949 ఫోన్ నెంబర్ తో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినచో తగు చర్య నిమిత్తం జనరేటర్లు సిద్ధం చేయడమైనదన్నారు. అదే విధంగా దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో పునరావాస కేంద్రం ఏర్పాట్లను ఎపిఐఐసి జోనల్ మేనేజరు కె. బాబ్జి పర్యవేక్షిస్తున్నారు. పునరావాస కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

దొర్నిపాడు, సెప్టెంబరు:05, శ్రీ ప్రస్థానం న్యూస్:-మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. గురువారము డాక్టర్. సర్వే పల్లి రాధ కృష్ణ, జయంతి నీ పురస్కరించుకొని మండలం లోనీ క్రిష్టి పాడు గ్రామం ఎంపియుపి. పాఠశాల్లో విద్యా కమిటీ చైర్మెన్ టి. వలి, అదర్యంలో ఎంపిటిసి సభ్యులు కె.మహబూబ్ బాషా, ఉపాధ్యాయ సిబ్బంది తో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం బదిలీ పై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, లకు పూల మాలలు వేసి శాలువాతో కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు..ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ బావి తరాలను తీర్చి దిద్దేలా గురువులందరు కూడా బాధ్యత గా పనిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు కట్టుబడి బాషా, కుంట కంట మహబూబ్ బాషా, మెహబూబ్ దౌల,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..



# గ్రంథాలయం ప్రారంభోత్సవ ము.... - పాణ్యం ఎమ్మెల్యేగౌరు చరితా రెడ్డి.....

శ్రీ ప్రస్థానం : పాణ్యం ఇన్చార్జి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని స్థానిక గడివేములలో నూతన గ్రంథాలయమును ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరీ చరితా రెడ్డి, నిర్మాణ ఖర్చు 13 లక్షల 15 వేలు లతో నిర్మించబడిన గ్రంథాలయమునను ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యేగౌరు చరితా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూమాట్లాడుతూ..... గ్రంథాలయమును స్థాపించి దాదాపు 40 సంవత్సరముల నుండి నేటి వరకు అద్దె భవనంలో నిర్వహించారు,ఈరోజు గ్రంథాలయమునకు సొంత భవనం ప్రారంభించడం



సంతోషకరమైన విషయం అన్నారు,మండల ప్రజలు విద్యార్థులు గ్రంథాలయమునకు వచ్చి చదువుకోవాలని,మంచి జ్ఞానాన్ని పొందాలని కోరుతూ మన గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగాగ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రస్తుత గ్రంథాలయమునకు ఆనందంగా రెండు గదుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని శాసనసభ్యులను కోరారు గ్రంథాలయ శాఖ అధికారి, వి వెంకటేశ్వర రెడ్డి,కార్యదర్శి కే ప్రకాష్ మరియు సమీప గ్రంథాలయ బ్రాంచిల అందరూ కలిసి పూలమాలతో మెమొంటోతో గౌరవ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, వంగాల వెంకటేశ్వర్ రెడ్డి, వజ్రాల గోవింద్ రెడ్డి, సి వి కృష్ణారెడ్డి,మధు,శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, భాగ్యలక్ష్మి, బషీర్ అహ్మద్, లైబ్రరియన్ రాఘవరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికైన మధు మతి,కి ఘన సన్మానం



– కోవెలకుంట్ల,సెప్టెంబర్:05,శ్రీ ప్రస్థానం న్యూస్ :- కోవెలకుంట్ల మండలం లోని స్థానిక పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణం లోనీ యం.పి.పి,పాఠశాల గాంధీ నగర్ లో ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న మధు మతి, మండల ఉత్తమ ఉపాద్యరాలిగా ఎన్నికయిన సందర్బంగా పాటశాల విద్యకమిటి చైర్మన్ మట్టి నాగేశ్వర ఆద్వర్యంలో మండల యం.ఈ.ఓ లు వెంకట సుబ్బయ్య, వెంకటరామిరెడ్డి,లు ఉపాధ్యాయ సిబ్బంది తో కలసిపూల పూలమాలలతో శాలువాతో కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం డాక్టర్. సర్వేపల్లి రాధా కృష్ణ చిత్ర పటానికి పులమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం పాటశాల విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మనోహర్ శిరోమణి ,యం.ఈ .ఓ ఆఫీస్ సిబ్బంది కులయప్ప ,విద్య వాలంటీర్ పద్మావతి ,స్కూల్ చైర్మన్ నాగేశ్వర రావు , మాజీ చైర్మన్ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు .అనంతరం మానవతా సంస్థ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మానవతా సంస్థ యందు ఆమెకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..అలాగే పట్టణంలోని స్థానిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. పకృతి పీఠం కార్యాలయంలో నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో మయలూరు ప్రధానోపాద్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు..

# ఉపాధ్యాయులందరూ ఉత్తములే - ఎంఈఓ విమల వసుంధర దేవి



శ్రీ ప్రస్థానం: పాణ్యం ఇన్చార్జి :గడివేముల: గడివేములలోని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో, గురువారం రోజు ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో, ఎంఈఓ విమల వసుంధర దేవి మాట్లాడుతూ, వృత్తులలోకెల్ల ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, అందువల్ల ఉపాధ్యాయులందరూ ఉత్తములే ఆని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు, అలాగే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నాడు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, సుజాత అన్నపూర్ణ దేవి బిలకల గూడూరు ప్రాథమికోన్నత పాఠశాల, పుల్లయ్య కరిమద్దల ప్రాథమిక పాఠశాల, లక్ష్మీ కాంత్ రెడ్డి దుర్వేసి ప్రాథమిక పాఠశాల, చంద్రశేఖర ఆచారి గడివేముల ప్రాథమిక పాఠశాల, జెసి నరసింహులు బొల్లవరం ప్రాథమిక పాఠశాల, షాహిన్ ఫాతిమా మంచాలకట్ట ప్రాధమికోన్నత పాఠశాల, నాగేంద్రం మంచాలకట్ట ప్రాథమికోన్నత పాఠశాల, శ్రీదేవి మంచాలకట్ట ప్రాథమికోన్నత పాఠశాల, శ్రీదేవి గడివేముల ప్రాథమిక పాఠశాల స్పెషల్, సుబ్బరాయుడు పైబోగుల ప్రాథమిక పాఠశాల. వీరిలో నరసింహులు, నాగేంద్రం హాజరుకానందున మిగిలినవారికి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్, పిఆర్ టియు, ఏపీటీఎఫ్ 1938, ఏపీటీఎఫ్ 257 ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంఈఓ విమల వసుంధర దేవిని అభినందించారు..

# విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శం హెచ్ఎం అరుణ కుమారి కానాల గ్రామం

శ్రీ ప్రస్థానం న్యూస్ ; సంజామల మండల పరిధిలోని కానాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు హెచ్ఎం అరుణ కుమారి తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులను హెచ్ఎం అరుణ కుమారి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన రాధా కృష్ణమోహన్ ను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం అరుణకుమారి పిలుపునిచ్చారు



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757